మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# లూయిస్ బ్రెయిలీ మహనీయుడు

**అంధుల లిపిని సృష్టించిన ఘనుడు : మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి**

**శిశు గృహలో లూయిస్ బ్రెయిలీ 217 వ జయంతి వేడుకలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త:** అంధుల కోసం లిపిని సృష్టించి వారి జీవితంలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం మెట్టుగడ్డలోని శిశు గృహలో లూయిస్ బ్రెయిలీ 217 వ జయంతి వేడుకల ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగంతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. దివ్యాంగులు సమావేశంలో సలహాలు, సూచనలు, ఇబ్బందులను ప్రస్తావనకు తీసుకువచ్చారని తెలిపారు. జిల్లా యంత్రాంగం ప్రతి నెల మొదటి బుధవారం దివ్యాంగులు,సీనియర్ సిటిజన్ లకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన సమస్యలు పరిష్కారానికి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అంధుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములు, డా. రమ్య, దివ్యాంగులు, వయో వృద్ధులు పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

# మహబూబ్‌నగర్ క్రీడా మైదానానికి రూ.16 కోట్లు

**త్వరలోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**జాతీయ స్థాయిలో రాణించాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మథిన్ సహకారంతో జిల్లా స్టేడియంలో నిర్వహించిన వాలీబాల్‌రూరల్ టోర్నమెంట్ క్రీడా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మహబూబ్‌నగర్ నుంచి పలువురు క్రీడాకారులు భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన విషయాన్ని గుర్తుచేశారు. కోరియా, జపాన్ వంటి దేశాల తరహాలో క్రీడా రంగం అభివృద్ధిచెందాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంస్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. క్రీడాకారులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో శిక్షణ పొందాలని, గెలుపు- ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలని –మిగతా4లో..






సమావేశంలో మ్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# గ్రామపంచాయతీ స్ఫూర్తిని మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించాలి

- బీఆర్ఎస్ హయాంలోనే కొత్తమున్సిపాలిటీలు
- మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని,కాంగ్రెస్ ఎగ్గొట్టిన హామీలను చర్చించాలి
- నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్, జనవరి 4,ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు చూపిన శ్రద్ధాస్ఫూర్తిని త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల్ని విజయంథంలో నడపాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో నిర్వహించిన దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర,కొత్తకోట,భూత్పూర్ మున్సిపాలిటీల బీఆర్ఎస్‌నాయకులు,కార్యకర్తల సమావేశంలో – మిగతా4లో..




రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**చిన్నచింతకుంట,జనవరి4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని అమ్మాపూర్ గ్రామంలో హైదరాబాద్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ అసోసియేషన్ (హాకా) రైతు సేవ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పండించిన వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తూ ప్రోత్సహిస్తుందని అని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం అందిస్తూ అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రైతులకు సరిపడా యూరియాను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధికి రేవంత్ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఇస్తున్న హామీలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కథలప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజారాంభూపాల్, అమ్మాపూర్ కురుమూర్తి సర్పంచులు రంజిత్ కుమార్, కురుమన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాలమూరుపై పట్టింపెవరిది..?

**పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్వరూపం**

| జిల్లా | ఆయకట్టు మండలాలు | ఆయకట్టు ఎకరాలు |
|---|---|---|
| నాగర్‌కర్నూల్ | 8 | 103389 |
| మహబూబ్‌నగర్ | 13 | 235319 |
| నారాయణపేట | 9 | 160955 |
| నల్గొండ | 21 | 29339 |
| రంగారెడ్డి | 20 | 359047 |
| వికారాబాద్ | 18 | 341951 |
| మొత్తం | 70 | 12,30,000 |

- ఏది వాస్తవం..ఏది అవాస్తవం..?
- రీ డిజైన్ వల్ల లాభమా..నష్టమా..
- జూరాల వద్ద లిఫ్ట్ చేసి ఉంటే లాభమా..?
- శ్రీశైలం వద్ద లిఫ్ట్ చేస్తున్నందుకు నష్టమా..?
- పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై వరుస కథనాలు..

**మహబూబ్నగర్ బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త :** ఆరు జిల్లాలు..70 మండలాలు.. 1226 గ్రామాల ఆయకట్టుతో 12,30,000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూపొందించిన మహత్తర ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల. అయితే గత కొంతకాలంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. ప్రాజెక్టు విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మాట్లాడడం మరింత వేడిని పెంచింది. రీ డిజైన్ చేయడం వల్ల ఖర్చుతో పాటు సమయం పెరిగిందని కాంగ్రెస్ వాదిస్తుంటే, రీ డిజైన్ వల్ల ఆయకట్టు పెరిగి నష్టం తగ్గిందని నీటి లభ్యత కూడా పెరిగిందని బి.ఆర్.ఎస్ నేతలు చెబుతున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై సమగ్ర కథనాలు నేటి నుంచి “వార్త“ తెలుగు జాతీయ దినపత్రికలో..

**రీ డిజైన్ కు ముందు..**

ప్రతిరోజు రెండు టీఎంసీల నీటిని ఎత్తిపోసుకుని సమగ్రంగా 35 రోజుల చొప్పున 70 టీఎంసీల నీటిని ఒడిసి పట్టాలన్న లక్ష్యంతో పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని గతంలో అంకురార్పణ చేశారు. 10 లక్షల ఆయకట్టుతో మూడు జలాశయాలను నిర్మించాలన్నది ప్రాజెక్టు డిపిఆర్ లో రూపొందించిన అంశం. గత ప్రతిపాదన ప్రకారం 47 గ్రామాలు ముంపునకు గురికాగా సుమారు 85000 మంది నింపు బాధితులు ఉండే అవకాశం ఉన్నది.

**రీ డిజైన్ చేశాక..**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక 2017లో అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు హయాంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ని రీ డిజైన్ చేస్తూ డి పి ఆర్ ను రూపొందించారు. ఇందులో భాగంగా రోజుకు రెండు టీఎంసీల నీటిని 60 రోజుల పాటు గరిష్టంగా ఎత్తిపోసి 120 టిఎంసి లను ఒడిసి పట్టుకునేందుకు రూపకల్పన చేశారు. మొత్తం ఆయకట్టు కూడా దాదాపు రెండున్నర లక్షలకు పెంచుతూ 12 లక్షల 30వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూపొందించారు. ఇందులో మొత్తం 6 జలాశయాలను రూపొందిస్తుండగా డి పీ ఆర్ తో పాటు దాదాపు 7 అత్యంత క్లిష్టతరమైన అనుమతులను పొందారు. నార్లాపూర్ వద్ద మొదటి పంపు డ్రైరన్ కూడా విజయవంతంగా పూర్తి చేసి నేడు రిజర్వాయర్ లో రెండు టీఎంసీల నీరు నిల్వ ఉండడమే ఎందుకు సాక్ష్యంగా నిలుస్తున్నది.

> 215 టీఎంసీల సామర్థ్యం ఉన్న శ్రీశైలం రిజర్వాయర్ వద్ద లిఫ్ట్ చేయొద్దని, ఏడు టీఎంసీల నికర సామర్థం ఉన్న జూరాల మీద ఆధారపడి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మించాలన్న కాంగ్రెస్ నాయకుల వాదనతో వారి తెలివితేటలు ఏంటో అర్థం అవుతుంది. కృష్ణ, గోదావరి జిల్లాలో తెలంగాణ వాటా తేల్చే నాటికే రాష్ట్రంలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు 100శాతం పూర్తి చేయాలనే లక్ష్యంతో కేసిఆర్ అడుగులు వేశారు. అందులో భాగంగానే ఉమ్మడి పాలమూరులోని కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తిచేస్తే కెసిఆర్‌కు పేరు వస్తుందన్న నెపంతోనే ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా తట్టెడు మట్టి కూడా ఎత్తలేదు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని.. పది,పదిహేను శాతం మిగిలి ఉన్న పనులను పూర్తి చేసి పాలమూరు ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాల్సిన అవసరం ఉన్నది.
>
> **- మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు సి లక్ష్మారెడ్డి**





ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా**

# ఇందిరమ్మ రాజ్యం

**పేద ప్రజల సొంతింటి కల ప్రజా పాలనతో సాధ్యమైనది**

**గద్వాల జనవరి 4, ప్రభాతవార్త:** నిరుపేద ప్రజలు ఆత్మ గౌరవంతో జీవించే విధంగా ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, పేద ప్రజల స్వంత ఇంటి కళ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలంతోనే సాధ్యం అయిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని జమ్మిచేడు లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఇందిరమ్మఇళ్లలో మొదటి దశ నిర్మాణంలో ఫరీదా బేగం మంజూరు కాగ ఆదివారం ఇల్లు నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో గద్వాల మండల పరిధిలోని బాస్రా చెరువు గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం జరిగినదనీ, నేడు ఇల్లు పూర్తి నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారిఖాతాలో డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరుగుతుందని, వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగిందనీ , దాదాపుగా 1500 పైగా ఇండ్లు –మిగతా4లో..



కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నుండి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నుండి సాగునీరు విడుదల

**దేవరకద్ర, జనవరి4 ప్రభాతవార్త :**దేవరకద్ర మండలంలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి నేడు ఆయకట్టుకు యాసంగి పంటకు కుడి, ఎడమ కాలువల ద్వారా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి (జిఎంఆర్) సాగునీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు ఈయాసంగిలో 5విడతలుగా సాగునీటిని విడుదల చేస్తున్నామని, అందులో భాగంగా నేడు తొలివిడతగా నీటిని విడుదల చేశామని పేర్కొన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 2013లో జూరాల సోర్స్‌గా పాలమూరు ప్రాజెక్టు కట్టాలని ఉమ్మడి రాష్ట్రంలోనే నిర్ణయం తీసుకున్నారని, సోర్స్ జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టిఎంసిలు తరలించే అవకాశం ఉండేదని, జూరాల నుంచి అయితే 60 రోజుల్లో 121 టిఎంసిలు తీసుకునే వాళ్లమని, సోర్స్ ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చటం వల్ల 68 టిఎంసిల స్థాయికి పడిపోయిందని, కమీషన్ల కోసం ప్లేస్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలంకు మార్చారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి

- యువత చూపు బిజెపి వైపే
- సమిష్టిగా కృషిచేసి ఎన్నికల్లో సత్తా చాటాలి
- అవినీతి అంతం బిజెపితోనే సాధ్యం
- క్షేత్రస్థాయికి కేంద్ర పథకాలు తీసుకెళ్లాలి
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ దిశా నిర్దేశం





నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని ఎంపీ డీకే అరుణ పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని పొరపాట్లను ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు తెలిపారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తుందని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పార్టీ నేతలందరూ మున్సిపాలిటీ ఎన్నికల్లో టీం వర్క్ చేయాలని, పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే వ్యూహ రచనలు చేయాలని దిశా నిర్దేశం చేశారు. వార్డుల వారిగా నేతలు బాధ్యత తీసుకొని –మిగతా4లో..

# రెండేళ్లలో మక్తల్-నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి

**భూ నిర్వాసిత రైతులకు ఎకరానికి రూ.20 లక్షల నష్టపరిహారం.. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి**

**నారాయణ పేట, జనవరి 4 ప్రభాతవార్త :** మక్తల్-నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూ నిర్వాసిత రైతులకు రాష్ట్ర క్రీడలు, పశుసం వర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెక్కులను పంపిణీ చేశారు. 111 మంది రైతులకు చెందిన 64.22 ఎకరాల భూములకు గాను మొత్తం రూ.5,81, 95,000 నష్టపరిహారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు సాధన కోసం పోరాటం చేసిన అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భారతదేశ చరిత్రలో ఏ ప్రాజెక్టుకూ ఇంత అధిక నష్టపరిహారం ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. పేట ప్రాంతం పూర్తిగా వర్షాధారిత ప్రాంతమని ఇక్కడ వ్యవసాయ అభివృద్ధికి మక్తల్ పేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఒక్కటే శాశ్వత పరిష్కారమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి చెందిన బిడ్డ కావడంతోనే ఎకరానికి రూ.14 లక్షల నష్టపరిహారాన్ని రూ.20 లక్షలకు పెంచారని తెలిపారు. రైతుల కోసం సీఎం వద్ద ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసి ఈ నష్టపరిహారం సాధించామని చెప్పారు. రూ.4,500 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారని తెలిపారు. జీఓ 333 మిగతా ప్రాంత రైతులకు వరప్రదాయినిగా మారిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం డబ్బును వృథా చేయకుండా మళ్లీ భూమి కొనుగోలు చేయాలని సూచించారు. గత ప్రభుత్వంలా కాకుండా, ప్రస్తుతం ముందుగా పరిహారం చెల్లించి తరువాతే ప్రాజెక్టు పనులు చేపడుతున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణా నది నుండి సమీపంగా నీటిని తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, కమిషన్ల కోసమే దూరం నుంచి నీటిని తీసుకువచ్చే ప్రయత్నం చేసిందని విమర్శించారు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టు ఈ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిరస్థాయిగా నిలిపే ప్రాజెక్టుగా మారుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వరి వేస్తే సిరి” అని నిరూపించామని, ప్రతి పేదవాడికి 6 కిలోల సన్న బియ్యం, వరికి గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేయించే బాధ్యత తనదేనని, రూ.210 కోట్లతో మక్తల్-నారాయణపేట 4 లేన్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని –మిగతా4లో..





మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి



హాజరైన నాయకులు, కార్యకర్తలు

## హామీ నెరవేర్చిన తాటిపర్తి సర్పంచి



తాటిపర్తిలో డ్రైనేజీలను పరిశీలిస్తున్న సర్పంచి హబీబా ఫసియోద్దిన్ ఇతర వార్డు సభ్యులు

**భూత్పూర్,జనవరి 4,ప్రభాతవార్త :** ఎన్నికల ముందు గ్రామ ప్రజలకిచ్చిన హామీ వాగ్దానాలను గెలిచిన తర్వాత నెరవేర్చిన తాటిపర్తి సర్పంచి హబీబాఫసియోద్దిన్‌ను గ్రామంలోని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామ సర్పంచికి పోటిచేసి గెలిచిన హబీబా ఫసియోద్దిన్ గ్రామంలోని డ్రైనేజీని మెరుగుపరుస్తానని అప్పట్లో హామీ ఇచ్చా రు. ఎన్నికలో సర్పంచిగా గెలిచి పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం హబీబాఫసియోద్దిన్ తన సహచరులైన వార్డు సభ్యులతో కలిసి వార్డుల్లో శిథిలావస్థలో ఉన్న డ్రైనేజీ కాల్వలను కూల్చి వాటి స్థానంలో కొత్తడ్రైనేజీ కాల్వలను నిర్మించి గ్రామ ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి హబీబాఫసియోద్దిన్‌తో పాటు ఉప సర్పంచి మద్ద రాఘవేందర్, వార్డు సభ్యులు గోపె లక్ష్మినారాయణ, మిట్ట నరేందర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పం చులు ఆకుల వెంకటయ్య, ఫసియోద్దిన్ గ్రామస్తులు గోపె పెద్ద నర్స య్య, చిన్న నర్స య్య, వంగూర్ లవయ్య, బొక్కల తిరుపతయ్య, వంగూర్ యాదయ్య, పటేల్ గొట్టె రాములు, బాలు, నరేష్, రాము, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం



కార్యకర్తల సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

**శ్రీరంగాపూర్, జనవరి 4 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఆదివారం శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల కమిటీలలో నూతన కమిటీల గురించి రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో ఏ విధంగా ముందుకు వెళ్లాలి కార్యచరణ ఎలా ఉండాలి అని చర్చించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం అందరికీ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందే విధంగా చూడాలని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలకు అందుబాటులో ఎల్లవేళలా ఉండాలని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నారికేళ గురుస్వామిగా గుర్తింపు నా పూర్వజన్మ సుకృతం

**జీవితాంతం అయ్యప్ప సేవయే నా లక్ష్యం**

**విష్వక్సేన గోశాలలో కొబ్బరి మొక్క నాటిన వాకిటి శ్రీధర్ గురుస్వామి, వాకిటి శ్రీధర్**



విశ్వక్సేన గోశాలలో కొబ్బరి మొక్క నాటుతున్న వాకిటి శ్రీధర్

**వనపర్తి, జనవరి 4 ప్రభాతవార్త :** ముత్తుకృష్ణ గురుస్వామి ఆశీర్వాదంతో అయ్యప్పమాల 18వ పడి ముగించుకున్న సందర్భంగా వాకిటి శ్రీధర్ తన నారికేళ గురుస్వామికి గుర్తింపుగా కొబ్బరి మొక్కను విష్వక్సే న గోశాలలో నాటారు. ఈ సందర్భంగా ముత్తు కృష్ణ గురుస్వామి మాట్లాడుతూ. నా శిష్యరికంలో వాకిటి నారికేళ గురుస్వామిగా గుర్తింపు పొందడం సంతోషం అని వారు పలువురికి అయ్యప్ప స్వాములకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ కొబ్బరి మొక్కను నాటడానికి అవకాశం ఇచ్చిన గోసేవపరులు, ప్రముఖ పండితులు రామాచార్యులుకి కృతజ్ఞతలు తెలిపారు. 18వ పడి పూర్తి చేయడానికి సహకరించిన గురుస్వాములకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రామాచారి, సనత్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్య వైద్యంపై దృష్టి సారిస్తాం..

**వల్లభాపురం సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి**



**వీపనగండ్ల జనవరి 4, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతంలో విద్యా వైద్యం ప్రజలకు అందుబాటులో లేనందుకు పట్టణ ప్రాంతాలకు ప్రజలు వలస వెళ్లి చదువుకోవడం గానీ ఆరోగ్యం చూయించుకోవడం గాని జరుగుతుందని మండలంలోని వల్లభాపురం సర్పంచ్ నల్ల పోతుల స్వరాజ్యలక్ష్మి అన్నా రు. అయితే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో తాము వల్లభాపురం సర్పంచ్ గా ఎన్నిక అయితే గ్రామ అభివృద్ధి తో పాటు విద్య వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ తాను కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో కనీసం కనీస వైద్యం కూడా అందుబాటులోకి లేదని ఆమె తెలిపారు. వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా గ్రామ సచివాలయంలో ప్రవేట్ క్లినిక్ సంబంధించి వైద్యుని నియమించడం కోసం ప్రయత్నం చేస్తానని ఆమె తెలిపారు కనీసం పిల్లలకు పెద్దవారికి కానీ వృద్ధులకు వైద్యం సౌకర్యం కల్పిస్తానని దీనితోపాటు గ్రామీణ ప్రాంతంలోని చదువుకునే పేద పిల్లలు ఇతర పట్టణ ప్రాంతాల్లోకి వెళ్లి చదువుకోలేనటువంటి పరిస్థితుల్లో ఉండేటటువంటి వారిని ఈ గ్రామంలో ఉండే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఎక్కువమంది చేరి చదువుకోవడానికి గ్రామంలో ఉండే ప్రజలను చైతన్యపరిచి దానికోసం పాటుపడతానని ఆమె తెలిపారు. ప్రజల సహకారంతో వారికి సంబంధించినటువంటి డ్రైనేజీ కానీయండి, రోడ్లు కానివ్వండి, వీధిలైట్లు కానివ్వండి ఇలా అనేక సమస్యలను పరిష్కరించే దిశగా నేను కృషి చేస్తానని ఆమె తెలిపారు..

## ముగిసిన సౌరభ దాస సాహిత్య పరీక్షలు



పరీక్షకు హాజరైన మహిళలు

**మహబూబ్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త :** విశ్వమద్వ మహా పరిషత్ సమస్త శ్రీ శ్రీ శ్రీ 10008 ఉత్తరాది మఠం ఉత్తరాది మఠం స్వాముల వారిచే స్థాపించబడిన సౌరభ దాస సాహిత్య విద్యాలయ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని విద్యాలయ నిర్వాహకులు పండిత ప్రమోదాచార్యులు, పాలమూరు దాస సాహిత్య సంచాలకులు సంధ్య నరసింహచార్యులు, విశ్రాంత సంచాలకులు శశిరేఖలు తెలిపారు. ఈ నెల 3,4 శని, ఆదివారం స్థానిక ఏనుగొండ సత్య ప్రమోద గిరిపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం ఉత్తరాది మఠంలో నిర్వహించామని తెలిపారు. గురువుల, ఆచార్యుల, సదస్సుల సహకారంతో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని వారు తెలిపారు.

## దామరగిద్ద సర్పంచ్‌కు ఘన సన్మానం



సర్పంచ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, జనవరి 4 ప్రభాతవార్త :** మున్నూరుకాపు సంఘం నారాయణ పేట జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతనంగా ఎన్నుకైనటువంటి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా దామరగిద్ద గ్రామ సర్పంచ్ అద్దన్ కనికిరెడ్డిని సన్మానించడం జరిగింది. అనంతరం కనికిరెడ్డి మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం నాకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉంది. ఈ గౌరవాన్ని నేను వ్యక్తిగతంగా కాకుండా, మా గ్రామ ప్రజలందరి ఆశీర్వాదంగా భావిస్తున్నాను. మున్నూరుకాపు సంఘం సమాజ సేవలో, ఐక్యతలో, విద్యాసంస్కృతి అభివృద్ధిలో ఎప్పటికీ ముందుంటుంది. అటువంటి గొప్ప సంఘం చేత సన్మానం పొందడం నా జీవితంలో ఒక మరిచిపోలేని ఘట్టం. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, న్యాయం-సమానత్వం అనే లక్ష్యాలతో సర్పంచ్‌గా నిజాయితీగా పని చేస్తానని ఈ సందర్భంగా మరోసారి మాటిస్తున్నాను. సంఘం ఇచ్చే సహకారం, సూచనలు నాకు ఎప్పటికీ మార్గదర్శకంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, సంఘం సభ్యులు, కుల పెద్దలు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ ఎలక్షన్ కన్వీనర్‌గా రాకాసి లోకనాథ్ రెడ్డి

**కో కన్వీనర్‌గా శ్రీశైలం బచ్చు రాములు నియామకం**

**బీజేపీ విస్తృతస్థాయి సమావేశాలు**

**- గెలుపే లక్ష్యంగా పట్టణ శాఖ ఆధ్వర్యంలో దూకుడు**



విస్తృత స్థాయి సమాజంలో మాట్లాడుతున్న అయ్యగారి ప్రభాకర్ రెడ్డి



సమావేశానికి హాజరైన బిజెపి శ్రేణులు

**వనపర్తి, జనవరి 4 ప్రభాతవార్త :** వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహకాలు ఆదివారం లోకనాథ్ రెడ్డి స్వగృహంలో బీజేపీ విస్తృతస్థాయి సమావేశం. వనపర్తి పట్టణ భారతీయ జనతా పార్టీ బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రానున్న మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం వనపర్తి మున్సిపాలిటీ బీజేపీ ఎలక్షన్ కన్వీనర్‌గా నియమితులైన రాకాసి లోకనాథ్ రెడ్డి స్వగృహంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన ప్రకారం వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ ఎలక్షన్ కన్వీనర్‌గా రాకాసి లోకనాథ్ రెడ్డి, కో కన్వీనర్‌గా శ్రీశైలం బచ్చు రాములు నియమితులైనట్లు అధికారికంగా ప్రకటించారు. సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించి, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని ఘన విజయం దిశగా నడిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రతి వార్డు స్థాయిలో బూత్ కమిటీల బలోపేతం, ఇంటింటి ప్రచారం, యువత మహిళల భాగస్వామ్యం పెంచడంపై ప్రత్యేకంగా చర్చించారు. వనపర్తి మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ శాఖ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువ మోర్చా, మహిళా మోర్చా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ,రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి ,భాషట్టి శ్రీనివాసులు, బండారు కుమారస్వామి, సీతారాములు, మాజీ పట్టణ అధ్యక్షులు సుమిత్రమ్మ ,జిల్లా కార్యదర్శి జంగం సురేందర్, ఆకుపోగు కుమార్, సరోజ ,కాటమోని కృష్ణ గౌడ్, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, వెంకటేష్ నాయుడు, ఎసి మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుగూరు లక్ష్మీ, రాములు, కవిత, రాయన్న సాగర్, పియం రాము, పికిల్లి రాములు, కేశవాచారి, మంజుల గోపాల్ యాదవ్, రాఘవేంద్ర నాయుడు, కొమ్ము శ్రీనివాసులు, మహేష్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు దంతోజు నవీన్, నల్లవతుల అరవింద్, ఉందే కోటి అంజి, కడమంచి శివ, గగనం శివ, కోన శ్రీకాంత్, చిన్న రాయుడు, పవన్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎన్.రవికుమార్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు చాణక్య, బూత్ స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోటూర్ రెజ్లింగ్ క్రీడాకారిణి శివరంజనికి బీఎస్పీ పూర్తి అండ

**జాతీయ స్థాయిలో రాణించిన బహుజన బిడ్డ**

**నారాయణపేట జిల్లాకు గర్వకారణం**

**అంతర్జాతీయ స్థాయిలో పోటీలకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తాం**

**బిఎస్పి జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



రెజ్లింగ్ క్రీడాకారిణి శివరంజనిని సన్మానిస్తున్న దృశ్యం

**ధన్వాడ, జనవరి 4 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం గోటూర్ గ్రామానికి చెందిన రెజ్లింగ్ క్రీడాకారిణి శివరంజనికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు, సహాయ సహకారాలు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరపున అందిస్తామని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఆదివారం గోటూర్ గ్రామంలో శివరంజనిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదింటి బహుజన బిడ్డ అయిన శివరంజని జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ చూపి రాణించడం నారాయణపేట జిల్లాకు గర్వకారణమని అన్నారు. ఇటువంటి ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రభుత్వం తక్షణమే అన్ని రకాల వసతులు కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ నేటి ప్రభుత్వాలు క్రీడాకారులకు కనీస భరోసా కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. బహుజన సమాజానికి చెందిన పేదింటి బిడ్డలు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నప్పుడు ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. శివరంజని అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందించడంతో పాటు ప్రత్యేక కోచ్‌ను నియమించేలా తగిన ఏర్పాట్లు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్, అజయ్ కుమార్, మోహన్, అలాగే గ్రామస్థులు బాల్‌రెడ్డి, రవి, కథలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తా

**సర్పంచు చింతగాళ్ళ శ్రీనివాసులును సన్మానించిన గట్టు కాడిపల్లి వాసులు**



గట్టు కాడిపల్లి లో సర్పంచు, ఉప సర్పంచును సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి

**ఉప్పునుంతల, జనవరి 4 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యగౌడు లను ఆదివారం గట్టు కాడి పల్లి వాసులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిపించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ నన్ను ఎంతో నమ్మకంతో సర్పంచుగా గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని మీరు అందించిన ఆశీర్వాదంతో గ్రామాభివృద్ధికి పాటుపడతానని సర్పంచ్ అన్నారు. సన్మానంతో పాటు తను మీకు సేవకునిగా పని చేసేందుకు బాధ్యత పెరిగిందని మీ అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి పాటు పడతానన్నారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సన్మానకార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, వార్డుసభ్యులు కుందేటి లక్ష్మయ్య, అంగన్‌వాడీ కార్యకర్త కల్లు సుగుణమ్మ, మాజీ వార్డు సభ్యులు శ్రీపురం భాస్కర్ రెడ్డి , కల్లు సురేష్ రెడ్డి, సూరం ప్రశాంత్ రెడ్డి, గడ్డం రామస్వామి, జగన్, గడ్డం కురుమయ్య, తగుల్లా తిరుపతయ్య, లాలయ్య, జంగచారి ,కేశమోని శ్రీనివాసులు, కుందేటి శివ, రజినీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమయపాలనపై గుత్త సుఖేందర్ రెడ్డి వ్యాఖ్యలు సరికావు



మాట్లాడుతున్న పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

**నారాయణపేట, జనవరి4 ప్రభాతవార్త :** ఉట్కూరు మండలంలో జరిగిన పీఆర్టీయూటీఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి, మంచి ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలని, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల శాసనమండలిలో చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి ఉపాధ్యాయులు నాలుగు గంటలకే పాఠశాలల నుంచి వెళ్లిపోతున్నారని చేసిన వ్యాఖ్యలు పూర్తిగా సరికావని వారు అన్నారు. ప్రభుత్వం అనేక ఆర్థిక ప్రయోజనాలు కల్పించకపోయినా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు కట్టుదిట్టమైన సమయపాలనతో పాఠశాలలను పరిరక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తాయని కావున గుత్త సుఖేందర్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉట్కూరు మండల అధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి నర్సింహా రెడ్డి, నారాయణపేట మండల అధ్యక్షులు ఎం. రఘువీర్, దామరగిద్ద మండల అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఉట్కూరు గౌరవ అధ్యక్షులు ఫజల్, రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు సభ సుల్తానా, మహిళా అధ్యక్షులు శ్రీ విద్య, సుజాతతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్‌లకు సన్మానం



ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన దృశ్యం

**నారాయణపేట, జనవరి 4 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని శాసన్‌పల్లి రోడ్డులో ఉన్న లక్ష్మి గార్డెన్స్‌లో జిల్లా మున్నూరు కాపు సంఘం కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికల్లో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన మున్నూరుకాపు అభ్యర్థులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లామున్నూరుకాపు సంఘం అధ్యక్షులు బండి శివరాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. ప్రధాన కార్యదర్శి సత్యారఘుపాల్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. గెలుపొందిన అభ్యర్థులు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి దిశగా అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. జొన్నల సుభాష్‌తో పాటు సంఘ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి మున్నూరుకాపు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గెలుపొందిన ప్రజాప్రతినిధులు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

## రాష్ట్రస్థాయిలో రెండో బహుమతి పొందిన గురుకుల విద్యార్థి

**అభినందించిన ప్రిన్సిపాల్ రాములు**



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

**మక్తల్‌టౌన్, జనవరి4 ప్రభాతవార్త :** మక్తల్ మహాత్మాజ్యోతిరావు ఫూలే గురుకుల కొత్త హాస్టల్ మక్తల్‌లో చదువుతూ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటిలో రెండో బహుమతి(వెండి పథకం) గెలుపొందడం జరిగింది. పి.పవన్‌కుమార్ తండ్రి పుర్ర ఆంజనేయులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో బహుమతి సాధించినట్లు తెలిపారు. సర్పంచ్ అయితే గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తారు అనే అంశంపై రాష్ట్ర స్థాయిలో రెండో బహుమతి రావడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపల్ రాములు, ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు.

## కంబాలపురం గ్రామ అభివృద్ధికి సేవకుడిగా పని చేస్తా



**శ్రీరంగాపూర్, జనవరి 4 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండలంలోని కంబలాపురం గ్రామ సర్పంచ్ అయినా పర్వత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కంబాల పురం గ్రామ సర్పంచ్ గా సేవ చేసే అవకాశం కంబలపురం గ్రామ ప్రజలు కల్పించినందుకు ఒక సేవకునిగా పనిచేస్తూ కం భాలపురం గ్రామాన్ని గ్రామ ప్రజల, యువకుల, మహిళల సహకారంతో అభివృద్ధి కార్యక్రమంలో ముందుకు తీసుకెళ్తానని కంబాలపూర్ సర్పంచ్ పర్వత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొనడం జరిగింది.

## కరాటేలో ఉత్తీర్ణత సాధించిన వారిని అభినందించిన ఎస్సై



కరాటే విద్యార్థులకు బెల్టులు అందజేసిన ఎస్సై హిమబిందు

**శ్రీరంగాపూర్, జనవరి 4 ప్రభాతవార్త :** ఆదివారం సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేటింగ్ టెస్టులు బాల బాలికలకు నిర్వహించడం జరిగింది. కలర్ బెల్టులో ఉత్తీర్ణత సాధించిన నయన, సాయి సుజన్, రోహిత్, నాయక్, నిత్యశ్రీ, సిద్ధార్థ, శ్రీధర్, జశ్విత, సాత్విక, దర్శక, జతిన్ లను బ్లాక్ బెల్ట్ విభాగంలో ఉత్తీర్ణత సాధించిన రంగస్వామి ధనుష్‌లకు శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు బెల్టులను అందజేయడం జరిగింది. కరాటే ఇన్స్పెక్టర్ భీష్మనాథ్ కరాటేలో ఉత్తీర్ణత సాధించిన వారిని సన్మానించి రూ.1000/ ల నగదు రివార్డును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ జోషిక, వేదవతి, గౌతమ్, జ్ఞానేశ్వర్, తశ్విన్ కరాటే మాస్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేత



సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఇస్మాయిల్

**అలంపూర్ జనవరి 4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర టెలికాం అడ్వజరీ కమిటీ మెంబర్ మహమ్మద్ ఇస్మాయిల్ ఆదివారం అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణానికి చెందిన మహేష్‌కి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.24,000/ రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల మాజీ ఎంపీపీ గోకారి, ర్యాలంపాడు సర్పంచ్ మహమ్మద్ రఫీ , గుందిమల్ల మాజీ సర్పంచ్ నర్సింహ నాయుడు , జోగులాంబ దేవాలయ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరిన కార్యకర్తలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

**అలంపూర్ జనవరి 4, ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని అలంపూరు పట్టణం 9వ వార్డ్ కు చెందిన (ఇమాంపురం మరియు వీవర్స్ కాలనీ) నుండి కుర్వ పెద్ద అయ్యన్న, కుర్వ శ్రీనివాసులు, కుర్వ సిద్ధన్న, పి.పెద్ద హుస్సేన్, కుర్వ జితేందర్, కుర్వ బాల రాముడు మరియు నాగప్ప ఆదివారం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ కమిటీ మెంబర్ మహమ్మద్ ఇస్మాయిల్, మహేష్ గౌడు, గరీబ్, చాంద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఎంపిటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం అవ్వండి

**అలంపూర్ మండల స్థాయి నాయకులతో సమావేశం**

**పార్టీలోకి ఎవరు వచ్చినా స్వాగతిస్తాం : అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్**

**అలంపూర్ జనవరి 4, ప్రభాతవార్త :** త్వరలో రాబోతున్న ఎంపిటీసీ, జడ్పిటిసి. మున్సిపల్ ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్‌కుమార్ గద్వాలలో అలంపూర్ మండల మున్సిపాలిటీకి సంబంధించిన నాయకులతో ప్రత్యేకి సమావేశం నిర్వహించారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం కొరకు అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా అందరిని కలుపుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది అని. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయాలనుకునే ప్రతి ఒక్కరికి పార్టీలోకి ఆహ్వానం ఉంటుంది అని సంపత్ కుమార్ అన్నారు .దీనికి సంబంధించి ముఖ్య నాయకులతో కమిటీ వేసి ఆసక్తి ఉన్న అభ్యర్థుల వివరాలు సేకరించే పనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీ ఏ సి.మెంబర్ ఇస్మాయిల్ ,మండల అధ్యక్షులు రాము,పట్టణ అధ్యక్షులు అసిఫ్, కామేశ్వర రెడ్డి,జాన్,నరసింహ ,మహేష్ గౌడ్ ,తదితరులు ఉన్నారు .



కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్


**అలంపూర్ జనవరి 4, ప్రభాతవార్త :** అలంపూర్ మండల పరిధిలోని క్యాతూర్ గ్రామ సర్పంచ్ హరి బీఆర్ఎస్ పార్టీని వీడి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నాడని ఇటీవలే గ్రామ సర్పంచులు గా గెలిచిన సర్పంచులకు త్వరలోనే ఆర్థిక నిధులు అందజేసి ఆయా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఆయా సర్పంచులు వచ్చే నిధులను ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయాలని అన్నారు. అలాగే వచ్చే మున్సిపాలిటీలలో కూడా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త స్వచ్ఛందంగా పనిచేసే మునిసిపాలిటీలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఏ సి మెంబర్ మహమ్మద్ ఇస్మాయిల్, అలంపూరు మాజీ వైస్ ఎంపీపీ అనురాధ శేఖర్ రెడ్డి, జోగులాంబ దేవాలయ మాజీ ధర్మకర్త వెంకటేశ్వర్లు, మహేష్ గౌడు, ప్రసాద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్

## భక్తులతో కిటకిటలాడిన మైసమ్మ ఆలయ ప్రాంగణం

**నవాబ్‌పేట, జనవరి 4 ప్రభాతవార్త :** వైభవోపేతంగా జరుగుతున్న మహిమాన్విత పర్వతాపూర్ మైసమ్మ జాతర సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల ధూప దీపాల బోనాలతో ఆలయం రద్దీగా మారింది. ఎల్లుండి మంగళవారం వరకు జరిగే జాతరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రతిక్షణం వారి అవసరాలకు అందుబాటులో ఉండి ఇబ్బందులు పడకుండా చూసుకున్నారు. జాతరకు ముస్తాబైన ఆలయం విద్యుత్ దీపాల కాంతిలో అమ్మవారి ఆలయం కనుల విందుగా కనిపించింది. కోరిన కోరికలు తీర్చే మహిమాన్విత అమ్మవారిగా కొలువుదీరిన కాకర్లపాడు గ్రామపంచాయతీలోని పర్వతాపూర్ మైసమ్మ జాతర భక్తి కార్యక్రమాలతో భక్తులను అలరింప చేశాయి.



భక్తులతో కిటకిటలాడుతున్న పర్వతాపూర్ మైసమ్మ ఆలయం

## ఈస్ట్ జోన్ ఫుట్ బాల్ టోర్నీకి పియు జట్టు పయనం

**అభినందించిన విసి శ్రీనివాస్**

**మహబూబ్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్ ఈస్ట్ జోన్ ఫుట్ బాల్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ ఫుట్బాల్ పురుషుల టీం ఆదివారం బయలుదేరింది. వాక్సిన్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో నేటి నుంచి ఈనెల 12 వరకు నిర్వహించేటటువంటి పోటీల్లో పాలమూరు యూనివర్సిటీ ఫుట్బాల్ పురుషుల టీం పాల్గొననున్నది. ఈ మేరకు ఆదివారం పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొ॥ జిఎన్ శ్రీనివాస్ క్రీడాకారులకు క్రీడా దుస్తులతో పాటు ట్రాక్ షూట్ ను ప్రత్యేకంగా అందించి వారిని అభినందించారు. పాలమూరు యూనివర్సిటీ క్రీడాకారులు తమ యొక్క ప్రతిభను కనబరిచి పోటీల్లో విజేతలుగా నిలవాలని రాబోయే రోజుల్లో పాలమూరు యూనివర్సిటీలో మంచి క్రీడా సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొ॥ పూస రమేష్ బాబు క్రీడల్లో ప్రత్యేకమైన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని తద్వారా క్రీడలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ వై.శ్రీనివాసులు, ఫుట్ బాల్ ఎన్ఐఎస్ కోచ్ లు జె. వెంకట రాములు, నికేష్ తోపాటు ఎంపికైన క్రీడాకారులు ఉన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న విసి శ్రీనివాస్

## మున్సిపల్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగరాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి**




బిజెపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి

**అమరచింత జనవరి 4, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పని చేసే మున్సిపల్‌లో బిజెపి జండా ఎగరవేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బీసీ కాలనీ పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన మున్సిపాలిటీ ఎన్నికల సనహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి కార్యకర్తలు ప్రతి గడపకు తీసుకువెళ్లి సంక్షేమ ఫలాలను ప్రజలకు చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసిన అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపడుతున్న పనులను రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. కార్యకర్తలు విభేదాలు వీడి బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలు పనిచేయాలనే ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరచింత పట్టణ బిజెపి అధ్యక్షురాలు మంగ లావణ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మెరువరాజు, బిజెపి పట్టణ కార్యదర్శి, వినోద్ కుమార్, బిజెపి ఉపాధ్యక్షులు, తోకలి భీమసేన, ఒగ్గ వెంకటేష్, బిజెపి కోశాధికారి సంబారి సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు నరాల నారాయణ, మరాఠీ అశోక్ కుమార్, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు క్యామ భాస్కర్, విజయ్, జగనాథం, నరసింహ గౌడ్, దుబాయ్ వెంకటేశ్వర రెడ్డి, ఒగ్గ పాండు, వీరన్న గౌడ్, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# 167 సార్లు రక్తదానం..

**122 సార్లు ప్లేట్లెట్స్, 23 సార్లు ప్లాస్మా దానం**

**తెలంగాణలోనే అత్యధిక సార్లు రక్తదానం**

**చేసిన వ్యక్తిగా రికార్డ్ సాధించిన లయన్ నటరాజ్**

**సావిత్రి బాయి పూలే జీవిత సాఫల్య పురస్కారం అందజేత**

**మహబూబ్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త:** 167 సార్లు రక్తదానం..122 సార్లు ప్లేట్లెట్స్ 23 సార్లు ప్లాస్మా దానం చేసి రాష్ట్రంలోనే అత్యధికంగా రక్తదానం చేసిన వ్యక్తిగా మహబూబ్‌నగర్ కు చెందిన లయన్ నటరాజ్ రికార్డు సృష్టించారు. దీంతో పాటు వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డా. అంబటి నటరాజ్ సావిత్రి బాయి పూలే జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం, సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ , చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం రాత్రి హైదరాబాద్ లో నిర్వహించిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులకు సావిత్రి బాయి పూలే పురస్కారాలు ప్రదానం చేశారు. సామాజిక వేత్తగా, రెడ్ క్రాస్ చైర్మన్ గా, లయన్స్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ గా సమాజానికి విశిష్ఠ సేవలందించిన లయన్ డా. అంబటి నటరాజ్ కు ఐఆర్ఎస్ సిర్ర శాంతి, శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.భారతి, సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ , చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ గూడూరు సీతామహా లక్ష్మీల చేతుల మీదుగా సావిత్రి బాయి పూలే జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అనే నినాదంతో సమాజంలో చైతన్యం నింపుతున్న లయన్ నటరాజ్ తెలంగాణలో అత్యధిక 167 సార్లు రక్తదానం. .122 సార్లు ప్లేట్లెట్స్... 23 సార్లు ప్లాస్మా ఇలా మొత్తం 312 సార్లు రక్తదానం చేసి రికార్డు సృష్టించారు. ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ గా సమాజానికి అందించిన సేవలకు గాను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా లయన్ నటరాజ్ బంగారు పతకం అందుకున్నారు. 33 సంవత్సరాలు రెడ్ క్రాస్ సంస్థతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రెడ్ క్రాస్ "విద్యానిధి" ద్వారా నీట్ లో మెరిట్ ర్యాంకులు సాధించిన నలుగురు పేద విద్యార్థినులకు ఒక్కొక్కరికి ఏడు లక్షలు వెచ్చించి ఫీజులు కట్టి, పుస్తకాలు కొని, వసతి సౌకర్యం కల్పించారు. కరోనా సమయంలో 48 మందికి స్వయంగా అంత్యక్రియలు నిర్వహించారు. తన నేతృత్వంలో రక్తదాన శిబిరాల ద్వారా దాదాపు రెండు లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అవయవదానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఎన్నో అనాథాశ్రమాలకు విరాళాలు అందిస్తున్నారు. దివంగత రాష్ట్రపతి ఏపీజె అబ్దుల్ కలాం చేతుల మీదుగా గతంలో మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్న ఘనత నటరాజ్ కు దక్కింది. అలాగే ఎన్నో జాతీయ, రాష్ట్రీయ పురస్కారాలు కూడా అందుకున్నారు.మరణించిన వారి నుంచి కార్నియాలను సేకరించి అంధులకు కొత్త జీవితాన్ని అందిస్తున్నారు. రక్తదానంతో ఎంతోమందికి ప్రాణదానం చేశారు. సమాజాన్ని చైతన్యం పరచడానికి ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒక నిత్య చైతన్య స్రవంతిగా, అలుపెరుగని సేవా తత్పరుడిగా నటరాజు పేరుగాంచారు. లయన్ డా. అంబటి నటరాజ్ అందిస్తున్న అత్యున్నతమైన సేవల్ని. వారి ఉన్నత ఆశయాలను అభినందిస్తూ సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్, చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. కాగా సావిత్రి బాయి పూలే జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న లయన్ నటరాజ్ ను పాలమూరు కు చెందిన పలువురు ప్రముఖులు అభిందించారు.



లయన్ నటరాజుకు అత్యున్నత పురస్కారం అందజేసి సన్మానిస్తున్న నిర్వాహకులు

## భూత్పూర్‌లో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**భూత్పూర్,జనవరి 4,ప్రభాతవార్త :** మాజీ సీఎం కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద తీసుకున్న భూములకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో చెల్లించకుండా రైతులను మోసం చేశారని,123 జీఓ ద్వారా రైతులకు తీరని అన్యాయం చేశారని,తిరిగి ఏం మొఖం పెట్టుకుని కర్వెన ప్రాజెక్టు సందర్శనకు మాజీ సీఎం కేసీఆర్ వస్తున్నారని,రైతులను నిండా ముంచిన మాజీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టు సందర్శనను అడుకుంటామని పేర్కొంటూ బీజేపి,కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం మధ్యాహ్నం భూత్పూర్ చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనుగ బోయ బాలకృష్ణ మాట్లాడుతూ కర్వెన ప్రాజెక్టు భూసేకరణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 123జీఓ తెచ్చి రైతులకు నష్టం కల్గించారని విమర్శించారు.123జీఓను రద్దు చేసి తమకు ప్రయోజనం చేకూర్చాలని నిర్వాసితులు కోర్టునాశ్రయించగా,కోర్టు 123జీఓ రద్దు చేసి దాని స్థానంలో 2013,2016,2017 చట్టాల్ని అంతకంటే మెరుగైన ప్రయోజనకారిగా ఉండే చట్టాల్ని అమలు చేయాలని అప్పట్లో కోర్టు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఆదేశాలిచ్చినప్పటికి గత ప్రభుత్వం అవేవి అమలు చేయకుండా రైతులకు తీరని నష్టాన్ని కలుగజేసిందని విమర్శించారు.రెండేళ్ల క్రితం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రాజెక్టు భూనిర్వాసితులకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు జయపాల్‌రెడ్డి(కొత్తూర్),ఎడ్ల శేఖర్‌రెడ్డి(ఆలూరు),ఫక్రుద్దిన్(కరివెన),శంకర్‌నాయక్(ఆలూరు తండా),నాగరాజు(కరివెన)పాల్గొన్నారు.



భూత్పూర్ చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ,వివిధ గ్రామాల రైతులు

## అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడుదాం

**వెనీజులా అధ్యక్షుడు మధురో, ఆయన**

**భార్య అరెస్టులను నిరసిస్తూ**

**సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం**

**సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పి.రామకృష్ణ**

**దామరగిద్ద,జనవరి4 ప్రభాతవార్త:** అమెరికా ఆధిపత్య ధోరణి నశించాలని యుద్ధ ప్రేరేపిత చర్యల్ని విరమించాలని, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దౌర్జన్యంగా వెనీజులా అధ్యక్షుడు మధురో ఆయన భార్య సిలియా ఫ్లోరెస్లను అత్యంత దుర్మార్గ పద్ధతుల్లో అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఉడ్మల్ గిద్ద గ్రామంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పి రామకృష్ణ, ఉపసర్పంచ్ తాయప్ప లు మాట్లాడుతూ దక్షి ణ అమెరికా వెనిజులా దేశ సార్వభౌమాధికార నియమాలను ఘోరంగా ఉల్లంఘిస్తూ వైమానిక దురాక్రమణ దాడులకు పాల్పడి దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్లను అత్యంత దుర్మార్గ చట్టవిరుద్ధ పద్ధతుల్లో అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎంఎల్ ) మాస్ లైన్ తీవ్రంగా ఖండిస్తుంది. మూడో ప్రపంచ దేశమైన వెనీజులపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను మా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఆదే దేశ ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడి పై ఆయన కుటుంబంపై ఇలాంటి బెదిరింపులు అక్రమ బలవంతపు అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్య రాజ్య సమితి నియమ, నిబంధనలకు దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంఘించడమే అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(యం ఎల్)మాస్ లైన్ పార్టీ గ్రామ కార్యదర్శి ఉప సర్పంచ్ తాయప్ప, పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మధు, పివైఎల్ జిల్లా నాయకులు మహేష్, పార్టీ నాయకులు శగ బాల్‌రాజ్ , మొత్కపల్లి రాజు, యం.రవి, పి. కిష్టప్ప, సుతారీ ఆశప్ప, బి.తాయప్ప, రాములు, గోపాల్, మాల లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

## పల్లెపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూ ఓడిన గెలిచిన ప్రజలతోనే ప్రజల కోసమే నా జీవితం సంపత్ కుమార్**

**అలంపూర్ జనవరి 4, ప్రభాతవార్త :** అలంపూర్ నియోజక వర్గం మానవపాడు,మండలం పల్లె పాడు గ్రామం లో కాంగ్రెస్ పార్టీ జెం డా ఆవిష్కరణ చేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ అనంతరం అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పల్లెపాడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మా ణం కొరకు అలంపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుమార్ కొబ్బ రికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికల అనంతరం గెలిచిన ఏ ఊరికి కాకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓడిపోయిన పల్లె పాడు కి వచ్చానని కార్యకర్తలు గెలిచిన ఓడిన అధైర్య పడాల్సిన అవసరం లేదు అని వారికి కాంగ్రెస్ పార్టీ సంపత్ కుమార్ అండగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే అభివృద్ధి సాధ్యం అని మొత్తం తెలంగాణ రాష్ట్రం లోనే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే అలంపూర్ నియోజక వర్గంలో అత్యధిక సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచారని అన్నారు. రాబోయే ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ ఓటు ద్వారా మద్దతు తెలిపి వారి ప్రాంత అభివృద్ధికి పాటు పడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుమార్ , గ్రామ నాయకులు బిసిరెడ్డి, మస్తాన్ ,లతో గద్వాల జిల్లా కార్యదర్శి మహమ్మద్ సిరాజ్ మండల అధ్యక్షులు జగన్ మోహన్ నాయుడు, వివిధ గ్రామాల సర్పంచి లు ,జిల్లా నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన సంపత్ కుమార్

## అప్పాయిపల్లిలో అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్

**లింగాల,జనవరి 4 ప్రభాతవార్త:** మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ విజయకృష్ణ అభివృద్ధి పనులు చేప ట్టారు. అప్పాయిపల్లి గ్రామంలోని అంబగిరి వెళ్ళే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు,ఇళ్ళ మధ్యలో పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించి మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుసనమోని వెంకటయ్య, వార్డు సభ్యులు పోచయ్య, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మొగిలి నిరంజన్,బతికే చంద్ర య్య, యువకులు శ్యాంసుందర్, ఆంజనేయులు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు చేపడుతున్న సర్పంచ్ విజయకృష్ణ

## చిన్నారుల జీవితానికి జీవన రేఖ

**వనపర్తిలో అత్యాధునిక నియో నేటల్ అంబులెన్స్**

**ఖిల్లా గణపురం జనవరి 4, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో నవజాత శిశువుల ఆరోగ్య భద్రతలు మరింత బలోపేతం చేసే దిశగా జీవీకే టీఎంఆర్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోనేటల్ అంబులెన్స్ సేవలు ప్రశంసనీయంగా కొనసాగుతున్నాయని అత్యవసర పరిస్థితుల్లో అప్పుడే జన్మించిన చిన్నారులకు ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు తక్షణ మరియు మంచి వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక అంబులెన్స్ లో విలువైన అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా 108 మేనేజర్ మెహబూబ్ అన్నారు. జిల్లాలో చిన్న పిల్లల ఆరోగ్య భద్రతే ముఖ్య లక్ష్యంగా ఈ సంస్థ పనిచేస్తుందని, ఈ అంబులెన్స్ సేవలను నిరంతరంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.

## బొలెరో వాహనం ఢీ వ్యక్తి మృతి



వాహనం ఢీకొని మృతి చెందిన వ్యక్తి

**మక్తల్ టౌన్, జనవరి 4 ప్రభాతవార్త :** మక్తల్ మండల పరిధిలో సత్యారం గ్రామానికి చెందిన పాషా (22) ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై వృత్తి వ్యాపార రీత్యా మక్తల్‌కు వస్తుండగా గుర్తుతెలియని బొలెరో వాహనం ఢీకొనడంతో వ్యక్తి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఆ గుర్తు తెలియని బొలెరో వాహనాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

## నూతన సర్పంచ్‌కు సన్మానం



తమ మిత్రుడు సర్పంచ్ కావడంతో సన్మానిస్తున్న దృశ్యం

**నవాబుపేట, జనవరి 3 ప్రభాతవార్త :** చిన్ననాటి స్నేహితులు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్లలో సర్పంచ్ గా ఎన్నికైన తమ క్లాస్ మేట్ ను కలిసి చదువుకున్న తోటి స్నేహితులు దాదాపు 30 మంది కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. నవాబుపేట మండల సర్పంచ్ గీతారాణి సుధాకర్‌ను చిన్నతనంలో కలిసి చదువుకున్న స్నేహితులు వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని సరదాగా ముచ్చటించుకున్నారు. ఈ సందర్భంగా వారి స్నేహితులు మాట్లాడుతూ జెకె ట్రస్టు ద్వారా వారు చేసిన సేవలు గుర్తు చేస్తూ, మండల కేంద్రానికి సర్పంచ్ గా ఎన్నిక కావడం సంతోషకరమైన విషయమని, ప్రజల్లో ఎప్పుడు ఇలాగే వారి మన్ననలు పొందుతూ వారి జీవితంలో ఇంకా మరెన్నో విజయాలు పొందాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గీత రాణి సుధాకర్ తో పాటు బంక మల్లేష్ దంపతులు జెకె ట్రస్ట్ డైరెక్టర్ నరసింహ చారి, ట్రస్ట్ సభ్యులు, వారి క్లాస్మేట్స్ తదితరులు ఉన్నారు.

## అడ్డాకుల ఉపసర్పంచి బీఆర్ఎస్‌లో చేరిక

**భూత్పూర్,జనవరి 4,ప్రభాతవార్త :** అడ్డాకుల గ్రామ కాంగ్రెస్ బలపరిచిన ఉపసర్పించి సాయిసాగర్ ఆదివారం అన్నాసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.మాజీ ఎమ్మెల్యే ఆల బీఆర్ఎస్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



శుభాకాంక్షలు ఎమ్మెల్యేకు తెలుపుతున్న గౌడ సంఘం నాయకులు

**మల్దకల్ జనవరి 4, ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి 2026 సంవత్సర సందర్భంగా గద్వాల జిల్లా గౌడ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు మేడికొండ వీరన్న గౌడ్, గోవర్ధన్ గౌడ్, రఘు, రాజ్ గౌడ్, కిషోర్ గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల శశివర్ధన్‌రెడ్డికి బీఆర్ఎస్ నాయకుల ఘననివాళి

**భూత్పూర్,జనవరి 4,ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు,బీఆర్ఎస్ నాయకుడు ఆల శశివర్ధన్‌రెడ్డి ద్వితీయ వర్ధంతిని ఆయన స్వగ్రామం అన్నాసాగర్‌లో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా శశివర్ధన్‌రెడ్డి చిత్రపటానికి మాజీఎమ్మెల్యే ఆలతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, భూత్పూర్ మండలబీఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు టి మురళిధర్‌గౌడ్,గడ్డం రాములు,మొహ్మద్ సాధిక్,వెంకట్రాములు, నర్సింహులు యాదవ్,బోయ చెన్నయ్య,మొహ్మద్ షాకీర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జి.చిన్నారెడ్డి**

**వనపర్తి,జనవరి 4 ప్రభాతవార్త :** మారుతున్న విద్యా విధానంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఒక ప్రైవేట్ బ్యాంకెట్ హాల్లో జరిగిన రామన్ ఐఐటి టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ



చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జి, చిన్నారెడ్డి

రానున్న తరానికి అత్యున్నత మైన సాంకేతిక పరిజ్ఞానాన్ని,విద్యను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఉన్నత చదువులు అభ్యసించిన విద్యార్థులు మన కన్న నేలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా విద్యార్థులు క్రమశిక్షణ,సంస్కారం అలవరచుకోవాలని వివరించారు. టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించిన డి.రాములు యాదవ్‌ను చిన్నారెడ్డి అభినందించారు. అతిథులుగా పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, ప్రజా వైద్యశాల డైరెక్టర్ డా.మురళీధర్, సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు తమకు ఇష్టమైన రంగాలలో రాణించాలని సూచించారు. అనంతరం విజేతలైన దాదాపు 50 మంది విద్యార్థులకు చిన్నారెడ్డి బహుమతి ప్రదానం చేశారు. ఈనాటి కార్యక్రమంలో రాజకీయ నాయకులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, నందిమల్ల యాదయ్య, ఉపాధ్యాయులు బైరోజు చంద్రశేఖర్, ఎంఎ సత్తార్, గంధం నాగరాజు, దేశి రమాదేవి, ప్రవీణ్, భాస్కర్, రాజేంద్రప్రసాద్ చారి,షఫీ, మద్దిలేటి, విజేతలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రివర్యులు

**మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా. సి లక్ష్మారెడ్డి**

**జడ్చర్ల,జనవరి 4 ప్రభాతవార్త :**జడ్చర్ల మండలం కిష్టారం గ్రామ పంచాయితీలో పిట్టల మల్లేష్ కూతురు (17) ప్రమాదవశాత్తు మరణించారు. మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు డా.సి లక్ష్మారెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000ల ఆర్థిక సహాయం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా అందించడం



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదయ్య, వైస్ ప్రెసిడెంట్ యాదయ్య, బన్సీలాల్ రాజేందర్ గౌడ్, 2వ వార్డ్ మెంబర్ సింగిదాస్ శ్రీనివాసులు, సున్నపు లక్ష్మయ్య, మున్నూరు కృష్ణయ్య, గొల్ల చుక్కయ్య, గొడుగు యాదయ్య, యువ నాయకులు పిట్టల వెంకటేష్, బోయపల్లి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భూకంపమా.. బ్లాస్టింగ్ చేసారా...

**మహబూబ్‌నగర్ టౌన్‌లో జనాల ఆందోళన**

**మహబూబ్‌నగర్, జనవరి 4 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రజలు భూకంపం వచ్చిందని భయాందోళన చెందారు. మహబూబ్ నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్వల్పంగా భూమి కనిపించినట్లు తెలిసింది. దీంతో అంతా ఒక్కసారిగా భయంతో ఇళ్లలోంచి బయటికి వచ్చారు. జనం.. హౌసింగ్ బోర్డ్ సమీపంలోని కొత్తగా నిర్మిస్తున్న పలు కాలనీలో సాయంత్రం ఏడు గంటల సమయంలో స్వల్పంగా కొన్ని సెకండ్ల పాటు భూ ప్రకంపనలు వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. ఇండ్లలోని కిటికీలు సామాన్లు అటు ఇటుగా కదలడంతో జనం బయటికి వచ్చారు. అయితే సమీపంలో పెద్ద బ్లాస్టింగ్ వినిపించిందని ఆ తర్వాత కంపించినట్లు అనిపించిందని స్థానికులు చెబుతున్నారు. ఇది భూకంపమా బ్లాస్టింగ్ వల్ల వచ్చిన ఎఫెక్టా ఆ తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా పట్టణంలోని క్రాంతి నగర్ లో కూడా భూమి స్వల్పంగా కనిపించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నది.

## ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ఇందిరమ్మ రాజ్యం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

నిర్మాణం పనులు కొనసాగుతున్నయని, లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలనీ సూచించారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన



నూతనంగా నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే, తదితరులు

అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా రైతు సమితి సంఘం మాజీ అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా సీనియర్ రమేష్ నాయుడు, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ఆలయం కమిటీ చైర్మన్ కురవ సతీష్, మాజీ కౌన్సిలర్స్, మురళి శ్రీను ముదిరాజ్ పూడూరు కృష్ణ, సాయి శ్యామ్ రెడ్డి, రిజ్వాన్, సుదర్శన్ సుధాకర్ తుమ్మల నర్సింహులు, టౌన్ అధ్యక్షుడు గోవిందు, నాయకులు కురుమన్న, ధర్మ నాయుడు, లక్ష్మన్న, గంగాధర్ గౌడ్, శ్రీరాములు, ప్రవీణ్, రాముడు, వీరేష్, డీలర్ ,చందుషాషా పరశురాముడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పనిచేయాలని పిలుపు నిచ్చారు. పార్టీ ముఖ్య నేతలు మున్సిపాలిటీల వారిగా సమావేశాలు నిర్వహించాలని ఇప్పటి నుంచే ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని, ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన సిద్ధంగా ఉండాలని సూచించారు. పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు సమావేశాలు నిర్వహించి అభ్యర్థుల ఎంపిక పై సమష్టి నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. గెలుపు అవకాశాలు, సమీకరణలు దృష్టిలో పెట్టుకుని పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తుందని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిలిపిన, పార్టీ గెలుపుకోసం పనిచేయాలని అన్నారు. మైనారిటీలను పార్టీలోకి ఆహ్వానించాలని, కేంద్ర ప్రభుత్వం తారతమ్య భావం లేకుండా సంక్షేమ,అభివృద్ధి పథకాలు అందిస్తుందని అన్నారు.ఎన్నికలలో బీజేపీ నుంచి పోటీ చేయాలని ఆసక్తి ఉన్న మైనారిటీలను ప్రోత్సహించాలని సూచించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ సింబల్స్ ఉంటుంది కాబట్టి మరింత ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకోవాలన్నారు. బంధు ప్రీతి,ఇతర కారణాలతో పార్టీకి నష్టం చేస్తే బీజేపీ కార్యకర్త అనే హక్కు కోల్పోతారని హితవు పలికారు. యువత, విద్యావంతులు బీజేపీ వైపు చూస్తున్నారని.. పార్టీ కోసం మరింత బలంగా పని చేస్తే గెలుపు తథ్యం అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల గురించి వివరించాలని సూచించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే అవినీతి అంతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశానికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, పాండు రంగారెడ్డి, వీరబ్రంహాచారి, సుదర్శన్ రెడ్డి, నర్సింహులు సాగర్, కృష్ణవర్ధన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, సుబ్రమణ్యం, రాజేశ్వర్, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చదనం, పరిశుభ్రతలో నెంబర్ వన్ చేస్తాం

**మహబూబ్‌నగర్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం**

మహబూబ్‌నగర్, బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ నగరాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధితో అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముడా నిధుల ద్వారా నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధం, పచ్చదనం, మహిళా సాధికారతతో కూడిన అభివృద్ధి అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా అలీస్ మార్ట్ వెనుక ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ ద్వారా చిన్నారులకు వినోదంతో పాటు ఆరోగ్యకర వాతావరణం కల్పించామని తెలిపారు. పాత తోటలోని పోచమ్మ దేవాలయం సమీపంలో, అంబేడ్కర్ కాలనీలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద షెడ్లు ఏర్పాటు చేయడం ద్వారా భక్తులకు సౌకర్యాలు మెరుగుపడ్డాయని అన్నారు. తెలంగాణ చౌరస్తాలోని బాలికల వసతి గృహంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడంతో విద్యార్థినులకు శుద్ధి త్రాగునీరు అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. అలాగే వేంకటేశ్వర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

కాలనీలోని శ్రీ హయగ్రీవ స్వామి దేవాలయం సమీపంలో పార్క్ అభివృద్ధి చేయడంతో పాటు, హౌసింగ్ బోర్డులో మహిళల కోసం ప్రత్యేక ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం, పునర్నిర్మాణం చేసిన పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వివరించారు. ఇవన్నీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన అభివృద్ధి పనులేనని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సంక్షేమం, అభివృద్ధి అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ దృఢ సంకల్పమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజలను నిరాశకు గురి చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యమైన వ్యవస్థలను పునర్నిర్మాణం చేస్తూ, సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా అమలు చేయడమే కాకుండా పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

చెప్పారు. మహబూబ్‌నగర్ నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రత, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ప్రజల సహకారంతో ఈ లక్ష్యాన్ని తప్పకుండా సాధిస్తామని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, తిరుమల వెంకటేష్, అంజద్, మోతిలాల్, శివశంకర్, రామాంజనేయులు, నాయకులు ఫయాజ్, ప్రవీణ్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, వర్ధ రవి, రాణి, గుమాల్ శ్రీనివాసులు, చర్ల శ్రీనివాసులు, రోజా రెడ్డి, యాదమ్మ, రవికిరణ్ పులిజాల తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు

**రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి**

**వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య**

**రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన**

**మహబూబ్‌నగర్ క్రైమ్,జనవరి 4 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధకాలనీల్లో ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించడగా, వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్య, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా రవాణా శాఖ వారి ప్రచార వాహనాన్ని వినియోగిస్తూ, పోలీస్-రవాణా శాఖలు సంయుక్తంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలని, అధిక వేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్‌ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా



అవగాహన కల్పిస్తున్న సిఐ అప్పయ్య

ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరి జీవితం అమూల్యమైనదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలమని ప్రజలకు వివరించారు.వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని వివిధ కాలనీల్లో రవాణా శాఖ ప్రచార వాహనం ద్వారా ఆడియో-విజువల్ సందేశాలు ప్రసారంచేస్తూ,ప్రజలకు రోడ్డు భద్రతపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈకార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.జిల్లాలో రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ ట్రాఫిక్‌నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ పోలీస్‌శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# పాలమూరు సామాజిక న్యాయ సభను విజయవంతం చేయండి

**రాష్ట్ర బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు ఎస్.రమేష్ గౌడ్**

**మహబూబ్‌నగర్,జనవరి 5 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జనవరి11న క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో పాలమూరు సామాజిక న్యాయ సభ జరగనుందని రాష్ట్ర బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు ఎస్.రమేష్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాబోయే మున్సిపాలిటీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను చట్టం ప్రకారం తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి ఇచ్చిన తర్వాతనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో 10 శాతం కూడా లేని ఓసీలకు బిజెపి ప్రభుత్వం 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆ పార్టీ బీసీల పట్ల చారిత్రక శత్రువుగా మిగిలిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉండి కాంగ్రెస్ ను బీసీల తరఫున నిలదీయకుండా అగ్రవర్ణాల పార్టీగానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి పార్లమెంట్లో చట్టసవరణ చేస్తూ తొమ్మిదో షెడ్యూల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్లు పెట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ టి.చిరంజీవులు రిటైర్డ్ ఐఎఎస్, జస్టిస్ ఈశ్వరయ్, బీసీ,ఎసీ, ఎస్టీ, జాకు చైర్మన్ డా, విశారదన్ మహరాజ్, బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంఘం సూర్యారావు ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా రానున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రెస్ మీట్ కు రాష్ట్రం నుంచి ముఖ్యఅతిథిగా హాజరైన డా. అవ్వారు వేణు కుమార్, బీసీ ఇంటలెక్చువల్ స్టేట్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ బీసీ బహుజన ఉద్యమ చరిత్రలో మొదటిసారిగా బీసీలు 5,123 సర్పంచులు, మొత్తం బహుజనజనాలు 84 స్థానాలను కైవసం చేసుకోవడం బిసి బహుజన్ల





మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు ఎస్.రమేష్ గౌడ్

చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. పాలమూరు సామాజిక న్యాయ సభను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజనులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ బెక్కరి జనార్ధన్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో ఇస్తామని హామీ ఇచ్చి బీసీల ఓట్లను వేసుకొని అధికారంలోకి వచ్చిందని, గత రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చక పోగా ఉత్తుత్తి జీవోలు ఇచ్చి బీసీలను దారుణంగా మోసం చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం తరఫున లక్ష్మణ్ గౌడ్,జుర్రు నారాయణ యాదవ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, బీసీ,ఎస్సీ, ఎస్టీ, రాష్ట్ర జాక్ కన్వీనర్ లక్ష్మి కాంత్ సారంగి, నాయకులు గోపాల్, వెంకటేష్, రంగయ్య, కరుణాకరన్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు ట్రాక్టర్లను పట్టుకున్న కర్ణాటక పోలీసులు

**పరిష్కారం చూపాలంటూ ట్రాక్టర్ల యజమానులు**

**నారాయణపేట, జనవరి 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పెద్దవాగు ఇసుక రీచ్ వద్ద శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటక పోలీసులు మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడంతో ఇరుపక్షాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణ అవసరాల కోసం నాగిరెడ్డిపల్లి పెద్దవాగు ఇసుక రీచ్ నుండి ఇసుక తరలించేందుకు అప్పటి నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అనుమతులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రంలోని చేలేరు ప్రాంతం, తెలంగాణ రాష్ట్రంలోని నాగిరెడ్డిపల్లి పెద్దవాగు నుంచి ప్రతిరోజూ ఇసుక రవాణా జరుగుతోంది. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం సైదాపూర్ సీఐ, ఎస్ఐ ఇతర పోలీసు సిబ్బందితో కలిసి ఇసుక రీచ్ వద్దకు చేరుకుని తమ రాష్ట్ర సరిహద్దు నుంచి ఇసుక తరలిస్తున్నారనే కారణంతో నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈడిగి రాజు (టీఎస్ 38 టీ 2543), కుమ్మరి ఆంజనేయులు (టీజీ 38 టీ 2318), బైనీ రాజు (టీఎస్ 17 ఎఫ్ 4222) నెంబర్ల గల ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో తమ పరిధిలో నుంచే ఇసుక తరలిస్తున్నామని,



ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

చెల్లుబాటు అయ్యే అనుమతులు ఉన్నప్పటికీ ట్రాక్టర్లను ఎందుకు పట్టుకుంటారని ట్రాక్టర్ యజమానులు కర్ణాటక పోలీసులను ప్రశ్నించడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. సమాచారం అందుకున్న ఊట్కూర్ తహసీల్దార్ చింతా రవి, మక్తల్ సీఐ, ఊట్కూర్ ఎస్ఐ రమేష్ ఇసుక రీచ్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కర్ణాటక పోలీసులు తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ పరిధిలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నామని స్పష్టం చేశారు. గతంలో కూడా పెద్దవాగు పరిధిలో కర్ణాటక-తెలంగాణ సరిహద్దులు స్పష్టంగా గుర్తించకపోవడంతో ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య ఇసుక రవాణా విషయంలో ఘర్షణలు జరిగిన సందర్భాలు ఉన్నాయని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. కలెక్టర్ ఆన్‌లైన్ అనుమతులు ఉన్నప్పటికీ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవడంపై నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు, ట్రాక్టర్ యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల మధ్య పెద్దవాగు సరిహద్దులను స్పష్టంగా గుర్తించి ఇసుక రవాణాపై శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పుట్టు పంచ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్, జనవరి 4 ప్రభాతవార్త :**శ్రీరంగాపురం మండలంలోని కంబాలపురం గ్రామంలో ఆదివారం ఇప్పటూరి శ్రీలత వెంకటేశ్వర్ల కుమార్తె ఐశ్వర్య పుట్టు పంచ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.పుట్టు పంచకార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఉమ్మడిమండలం కాంగ్రెస్,టిఆర్ఎస్ నాయకులు స్నేహితులు గౌని బుచ్చారెడ్డి, కోదండరామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి,ఆనంద్ సాగర్, నాగిరెడ్డి,మేకల అశోక్, గౌడ నాయక్, బీసీ రెడ్డి గంగాధర్,పెంటయ్య, కురుమయ్య, వడ్ల సత్తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహబూబ్‌నగర్ క్రీడా మైదానానికి రూ.16 కోట్లు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

సూచించారు. క్రీడాకారు లకు అవసరమైన అన్నిరకాల మౌలిక వసతులు,సదుపాయాలు కల్పిం చేందుకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చా రు. త్వరలోనే రూ.16 కోట్ల వ్యయంతో జిల్లా క్రీడా మైదానం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్ర మం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా రంగంలో మరింత ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. అంతకుముందు నిర్వా హకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సి పల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, ప్రశాంత్, నాయకులు చెన్న వీరయ్య , శేఖర్, శ్యాం , హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రజినీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ స్ఫూర్తిని మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందు కున్నారన్నారు.తమ ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు(దేవరకద్ర,కొత్తకోట,భూత్పూర్)ఏర్పడ్డాయని పేర్కొన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలోనే జరిగిందని స్పష్టంచేశారు. మున్సిపాలిటీలల బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని, కాంగ్రెస్ ఎగ్గొట్టిన హామీలను బేరీజు వేసుకుంటూ ప్రజల ముందు వివరించా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేసి గెలిపించాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భూత్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,మాజీ ఎంపిపి సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, పార్టీ నాయకు లు టి మురళిధర్‌గౌడ్,మొహ్మద్ సాధిక్,గడ్డం రాములు,గడ్డం ప్రేమ్‌లతో పాటు కొత్తకోట మాజీ ఎంపిపి వామన్‌కుమార్‌గౌడ్ ఇతర నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండేళ్లలో మక్తల్-నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి

**మొదటి పేజీ తరువాయి భాగం..**



భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందజేస్తున్న మంత్రి

వెల్లడించారు.విద్య,ఉద్యోగాలు,అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శివకుమార్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో రామచంద్ర నాయక్, నీటిపారుదల శాఖ సీఈ ఏఎస్ఎన్ రెడ్డి,ఎస్ఈ హెచ్‌టీ శ్రీధర్,ఈఈ బ్రహ్మానంద రెడ్డి,మత్స్యసహకార సంఘం జిల్లాఅధ్యక్షుడు కాంత్ కుమార్, మక్తల్ మార్కెట్ వైస్‌చైర్మన్ గణేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, పేట మార్కెట్ వైస్ చైర్మన్ కోణంగేరి హనుమంతు, ఏఓ శ్రీధర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.